

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 132 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 12-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## ఉర్విల్ ఉప్పెన





## వేసవి శిబిరాలను

వేసవి సెలవుల్లో విద్యార్థులు సమ యం వృధా చేయకుండా వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్ పట్టణం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ 15 రోజుల పాటు జరుగనున్నాయి. శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం: సీఎం

పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు.ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు.



సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సీఐఐది కీలక పాత్ర అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

## బిశ్వ ప్రమాణ స్వీకారానికి సీఎం బాబు, లోకేశ్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ముగిసింది. పలువురు కేంద్రమంత్రులతో సమావేశాలు పూర్తి చేసిన అనంతరం అస్సాం రాజధాని గౌహతికి సీఎం యలుదేరారు. ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనడానికి సీఎం అక్కడికి వెళ్తున్నారు. సీఎంతో పాటు మంత్రి నారా లోకేశ్ కూడా ఈ పర్యటనలో ఉన్నారు.

## అమిత్ షా తో చంద్రబాబు భేటీ

కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఎపి సిఎం చంద్రబాబు సోమవారం సమావేశమయ్యారు. విభజన హామీల్లో పెండింగ్ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో మరిన్ని కేంద్ర సంస్థల ఏర్పాటుపై చంద్రబాబు ప్రతిపాదనలు అందించినట్లు తెలిసింది. కో ఆపరేటివ్ శాఖ నుంచి మరింత సహకారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని మంత్రిని సిఎం కోరారు. అమరావతిలో పనుల పురోగతిని వివరించి నిధుల సహకారం పెంచాలని విజ్ఞప్తి చేశారు.



## జులై నుండి విబి-గ్రామ్ జి చట్టం

న్యూఢిల్లీ : విబి-గ్రామ్ జి చట్టాన్ని బలవంతంగా గ్రామీణ ప్రజల నెత్తిన రుద్దేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి .. ఆ చట్టం స్థానంలో విబి-గ్రామ్ జి చట్టాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ చట్టం జులై 1 నుండి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమల్లోకి రానుందని సోమవారం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొంది. ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ ఇజిఎ)ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువస్తామని మరో నోటిఫికేషన్ లో తెలిపింది.



# పల్లెకు చేరని బస్సు

- గ్రామీణ ప్రాంతవాసులకు తప్పని ఇక్కట్లు
- తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం
- ఉన్నతాధికారులు స్పందించాలని విన్నపం




జిల్లాలో పలు గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసు సేవలు అందడం లేదు. ఆక్యుపెన్సీ లేదనే కారణంతో మారుమూల గ్రామాలకు సర్వీసులు నిలిచి పోయాయి. రోడ్డు సదుపాయం ఉన్నా.. వివిధ మండల కేంద్రాలకు కూడా బస్సులు వెళ్లడం లేదు. నైట్ హాల్ట్ సర్వీసులను సైతం రద్దుచేశారు. దీంతో పల్లెవాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో వారంతా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.జిల్లాలో సాలూరు, పార్వతీపురం, పాలకొండలో ఆర్టీసీ డిపోలున్నాయి. వాటి పరిధిలో నిత్యం ఎన్నో బస్సులు నడుస్తున్నాయి. అయితే పల్లె ప్రాంతాలకు అవి చేరడం లేదు. గతంలో ఉన్న సర్వీసులను సైతం రద్దు చేసి, లాభాలొచ్చే మార్గాల్లోనే బస్సులను నడుపుతున్నారనే ఆరోపణలున్నాయి.

# అమ్మో మలేరియా

- జ్వరాలతో సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన చిన్నారులు
- చిన్నారులను పీడిస్తున్న జ్వరాలు
- సీతంపేట ఆసుపత్రి కిటకిట



సీతంపేట ఏజెన్సీని మలేరియా వణికిస్తోంది. ఇటీవల కాలంలో అధికంగా పాజిటివ్ కేసులు నమోదవుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సోమవారం 360 వరకు ఓపీ నమోదైంది. వీరిలో అధికశాతం మంది జ్వర బాధితులే ఉన్నారు. సీతంపేట ఏజెన్సీని మలేరియా వణికిస్తోంది. ఇటీవల కాలంలో అధికంగా పాజిటివ్ కేసులు నమోదవుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సోమవారం 360 వరకు ఓపీ నమోదైంది. వీరిలో అధికశాతం మంది జ్వర బాధితులే ఉన్నారు. 60వరకు మలేరియా పాజిటివ్ కేసులు నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా మలేరియా పాజిటివ్ కేసుల్లో ఎక్కువ మంది చిన్నారులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

# కరెంట్ కోతలు



జిల్లాలో అనధికార విద్యుత్ కోతలు అధికమయ్యాయి. పల్లె, పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకూ ఈ సమస్య తీవ్రమవుతోంది. అసలే వేసవి కాలం.. ఆపై మండే ఎండలు.. తరచూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చిన్నపాటి గాలి వీచినా.. ఓ మోస్తరు వర్షం పడినా చాలు.. గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ఇక గ్రామాల్లో పరిస్థితి అయితే దారుణం. రెండు, మూడ్రోజుల పాటు కరెంట్ సరఫరా ఉండడం లేదు. దీంతో పల్లెలు అంధకారంలో మగ్గాల్సి వస్తోంది.పల్లెవాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

# ప్రైవేట్ -టార్గెట్




ప్రైవేటు స్కూళ్ల టీచర్లకు యాజమాన్యాలు టార్గెట్లు పెట్టాయి. అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం, జీతం ఉంటుందని, లేదంటే రెండు ఉండవని హెచ్చరిస్తున్నారు. అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం, జీతం.ప్రైవేటు స్కూళ్ల టీచర్లకు యాజమాన్యాలు టార్గెట్లు పెట్టాయి. అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం, జీతం ఉంటుందని, లేదంటే రెండు ఉండవని హెచ్చరిస్తున్నారు. ప్రైవేటు టీచర్లు మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చాయి కార్పొరేట్ విద్యాసంస్థలు. ఎంతలా అంటే అడ్మిషన్ల కోసం పీక్కుతుంటున్నారు. టార్గెట్ పెట్టి మరీ పీడిస్తున్నాయి. రాత్రి పూట సమావేశాలు పెట్టి యాజమాన్యం తిడుతున్నారు.

# శాయ్ హాస్టల్ కర్నూలులోనే

- స్పష్టం చేసిన మంత్రి టీజీ భరత్



శాయ్ స్పోర్ట్స్ హాస్టల్ కర్నూలులోనే కొనసాగుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్, ఎంపీ, శాఫ్ చైర్మన్. సోమవారం ఎంపీ బస్తిపాటి నాగరాజు, శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి మంత్రి టీజీ భరత్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో ఉన్న శాయ్ స్పోర్ట్స్ హాస్టల్ ఇతర ప్రాంతాలకు తరలించే ఉద్దేశం లేదన్నారు. అవసరమైతే కర్నూలుకు ఏమైనా తీసుకురావడమే తప్ప ఇక్కడి నుంచి ఏదీ తరలించేది లేదన్నారు.

## మంత్రాలయంలో ప్రభుత్వ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలి -ఏఐవైఎఫ్



**మంత్రాలయంలో. మే 11 (పల్లె వెలుగు ):**

మంత్రాలయంలో 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మంత్రాలయం మండల కార్యదర్శి రాజు, నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు చంటి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆధ్యాత్మిక కేంద్రమైన మంత్రాలయం నిత్యం దేశ నలుమూలల నుండి భక్తులతో రద్దీగా ఉంటుందని ఇలాంటి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ప్రజలకు, అత్యవసర పరిస్థితుల భక్తులకి ప్రభుత్వ వైద్యశాల లేకపోవడం బాధాకరమన్నారు .2009లో మంత్రాలయం నియోజకవర్గం నియోజకవర్గ కేంద్రముగా మంత్రాలయం ఏర్పాటు అయినప్పటికీ స్థానికంగా ఉండే ప్రజలకి వైద్య కావాలంటే మాత్రం ఆదోని, ఎమ్మిగనూరు, లేదా సుదూర ప్రాంతమైన కర్నూలు కి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారి ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపైన మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ప్రజాప్రతినిధులను స్థానిక అధికారుల పైన ఏఐవైఎఫ్ గా ఒత్తిడి చేస్తే ప్రభుత్వ స్థలం లేదని హాస్పిటల్ కట్టడానికి నిధులు సమీకరిస్తామని చెప్పడం జరిగిందని ఏఐవైఎఫ్ గా మంత్రాలయ పీఠాధిపతిని ఇదే విషయమై కలవగా పీఠాధిపతి ఒక ఎకరా స్థలం ప్రభుత్వ ఆసుపత్రికి స్థలం కేటాయించడం జరిగిందని అయితే ఇప్పటి వరకు స్థానిక ప్రజాప్రతినిధులు గాని, స్థానిక ప్రభుత్వాధికారులు గాని హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మంత్రాలయంలో 100 పడకలతో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకి, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకి మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.

## కెమిస్టుల జీవనాధారం ప్రజారోగ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్త బంద్ కు పిలుపు

**నంద్యాల ప్రతినిధి. మే 11 (పల్లె వెలుగు ):**

ఏఐఓసిడి దేశవ్యాప్తంగా ఉన్న 12.40 లక్షలకుపైగా కెమిస్టులు, ఆన్లైన్ ఫార్మసీల నియంత్రణలేని కార్యకలాపాలు మరియు అన్యాయ డిస్కౌంట్ విధానాలకు వ్యతిరేకంగా వీధుల్లోకి రానున్నారు.అక్రమ ఈ-ఫార్మసీలు మరియు భారీ డిస్కౌంట్ల కారణంగా దాదాపు 5 కోట్ల మంది ఆధారపడిన కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడింది.దేశవ్యాప్తంగా 12.40 లక్షలకుపైగా కెమిస్టులు మరియు ఔషధ పంపిణీదారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిల భారత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టుల సంఘం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా 2026 మే 20 బుధవారం ఒకరోజు దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వెంకటరత్నం తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించిన వినతిపత్రంలో, ఫార్మాస్యూటికల్ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని సంస్థ పేర్కొంది. దీని వల్ల దేశవ్యాప్తంగా కెమిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలిపింది. ఏఐఓసిడీ అధ్యక్షుడు జె. ఎస్. షిండే మరియు ప్రధాన కార్యదర్శి రాజీవ్ సింఘాల్ సంయుక్తంగా మాట్లాడుతూ ఇది కేవలం వ్యాపారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, రోగుల భద్రతకు సంబంధించిన అంశం కూడా.ప్రభుత్వం మే 20 లోపు ఈ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, మేము నిరవధిక ఆందోళన ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## భూపనపాడుకు భరోసాగా నిలిచిన జిల్లా కలెక్టర్







30 ఏళ్ల సమస్యలకు ఆరు నెలల్లో శాశ్వత పరిష్కారం.

"భూపనపాడు ఆడపడుచు"గా కలెక్టర్ రాజకుమారికి గ్రామస్థుల ఘన సన్మానం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సమస్యలను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కారం చూపితే గ్రామాల రూపురేఖలు ఎలా మారుతాయో భూపనపాడు గ్రామం నేటి పరిస్థితి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో పాణ్యం మండలం భూపనపాడు గ్రామ ప్రజలు తమ గ్రామ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత కలిసి గజమాలలు, పసుపు-కుంకుమలతో ఆమెకు సత్కారం నిర్వహించారు. ప్రేమాభిమానాల సూచకంగా కలెక్టర్‌ను "భూపనపాడు ఆడపడుచు"గా అభివర్ణించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూపనపాడు బీసీ కాలనీకి జిల్లా కలెక్టర్ చొరవతో కొత్త జీవం లభించిందన్నారు. గత 30 ఏళ్లుగా కాలనీలో సరైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ప్రతి వర్షాకాలంలో మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనేదని వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి, వర్షంలోనే కాలనీ వీధులన్నీ తిరిగి పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన ఆమె వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సీసీ రోడ్లు, సమగ్ర డ్రైనేజీ నిర్మాణ పనులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఆమె ప్రత్యేక చొరవతో కేవలం ఆరు నెలల్లోనే పనులు పూర్తై గ్రామం పూర్తిగా మారిపోయిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం వర్షం కురిసినా నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ ద్వారా సాఫీగా వెళ్లిపోతోందని, ఆధునిక సదుపాయాలతో కూడిన రహదారులు అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి ఫలితం కాదని, ఇంజనీరింగ్ శాఖతో పాటు అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషివల్లే సాధ్యమైందన్నారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాల కంటే గ్రామ అభివృద్ధి, ఉమ్మడి సమస్యల పరిష్కారానికి ఏకమై కృషి చేయడం తనను ఎంతో ఆకట్టుకుందని చెప్పారు. తక్కువ సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేసిన అధికారులను ఆమె అభినందించారు. తమపై చూపిన ప్రేమాభిమానాలకు భూపనపాడు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి సేవలను గ్రామస్థులు కొనియాడారు. ఇలాంటి అధికారులు జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఎంపీలు ఘన స్వాగతం

**పల్లె వెలుగు న్యూఢిల్లీ.**





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకోగానే పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించామన్నారు. అనంతరం, ముఖ్యమంత్రి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్రం నుండి రావాల్సిన నిధులు విషయంలో ఎంపీలకు దిశానిర్దేశం చేశారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి: ఎంఈఓ ఎం. శ్రీనివాసులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బడి పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా సోమవారం కొంగనపాడు మరియు పెద్ద కొట్టాల గ్రామాల్లో ఉత్సాహంగా అవగాహన ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఎం. శ్రీనివాసులు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, విద్యా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి అడ్మిషన్లు ఎంఈఓ గారు స్వయంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ బడులలో అందుతున్న నాణ్యమైన విద్య, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మరియు పౌష్టికాహారం (మధ్యాహ్న భోజనం) గురించి వివరించారు. ఈ ప్రచారంలో భాగంగానే విద్యార్థులను అక్కడికక్కడే 1వ తరగతి మరియు 7వ తరగతుల్లో జాయిన్ చేసుకుని అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఘనంగా అవగాహన ర్యాలీ. గ్రామ వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని "సర్కారు బడి - చదువుల గుడి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ కార్యకర్తలు మరియు పాఠశాల విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు మరియు తల్లిదండ్రుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

# క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం







**కర్నూలు స్టేడియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నాం**

**స్పోర్ట్స్ హాస్టల్‌ను కర్నూలులోనే కొనసాగిస్తాం యువత ప్రతిరోజూ**

**వ్యాయామం, క్రీడల్లో పాల్గొనాలి**

**రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ గుప్తా**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని, కర్నూలు స్టేడియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని సమ్మర్ కోచింగ్ క్యాంపును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు, శాప్ చైర్మన్ రవి నాయుడు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపులో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో మంత్రి ముచ్చటించి వారి ప్రతిభను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూడ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలంటే ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం చేసే వారు శారీరకంగా, మానసికంగా మరింత ఉత్సాహంగా ఉండి తమ పనులను పదిరెట్లు ఎక్కువ సామర్థ్యంతో నిర్వహించగలరని పేర్కొన్నారు. టీజీవీ గ్రూప్ తరఫున దశాబ్దాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వస్తున్నామని, ప్రతిభ ఉన్న యువతకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కర్నూలు జిల్లాలో క్రీడలకు అనుకూలమైన వాతావరణం ఉందని, ఇక్కడి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని అన్నారు. కర్నూలు స్పోర్ట్స్ హాస్టల్‌ను ఎక్కడికీ తరలించే ఆలోచన లేదని స్పష్టం చేసిన మంత్రి, హాస్టల్‌ను మరింత మెరుగైన సౌకర్యాలతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే కర్నూలు స్టేడియంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో క్రీడా సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునేలా నగరంలోని పార్కులను వ్యాయామానికి అనుకూలంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. యువత క్రీడలను కెరీర్‌గా కూడా తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని హామీ ఇచ్చారు. క్రీడారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎంపీ బస్తిపాటి నాగరాజు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూడ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలను సందర్శించినప్పటికీ, కర్నూలు జిల్లాలో ఉన్న స్థాయి క్రీడా వసతులు మరెక్కడా కనిపించలేదని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు తాను, మంత్రివర్యులు కలిసి స్టేడియంను పరిశీలించిన సమయంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి హామీ ఇచ్చామని తెలిపారు. ఆ హామీ మేరకు ప్రస్తుతం స్టేడియంలో అత్యాధునిక సింథటిక్ ట్రాక్ ఏర్పాటు కావడం మంత్రి వారి ప్రత్యేక చొరవ, కృషి ఫలితమేనని కొనియాడారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారంగా స్టేడియం నిర్వహణ మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, యువత ప్రతిభను వెలికితీసే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్‌కు విద్యార్థులు, యువత నుంచి విశేష స్పందన రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే విద్యా రంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కర్నూలు స్టేడియాన్ని మరింత ఆధునికంగా అభివృద్ధి చేసే దిశగా విస్తృత స్థాయిలో చర్చలు కొనసాగుతున్నాయని, ఎంపీ స్పష్టం చేశారు. సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకుని జాతీయఅంతర్జాతీయ స్థాయిలో రాణించాలి. యువత ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి క్రీడలే ఉత్తమ మార్గం : శాప్ చైర్మన్ రవి నాయుడు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపులు యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకుని అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ యువత క్రీడల వైపు రావాలని, కనీసం వాకింగ్, యోగా వంటి శారీరక వ్యాయామాలలోనైనా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరినీ గ్రౌండ్ వైపు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి సమ్మర్ క్యాంపులను మరింత విభిన్నంగా నిర్వహిస్తున్నామని, ప్రతి క్యాంపుకు రూ.10 వేల చొప్పున నిధులు, క్రీడాకారులకు చిక్కీ, డైట్ సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో పాటు దాతలు కూడా ముందుకు వచ్చి పిల్లల పోషకాహార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇప్పటికే పలువురు దాతలు ముందుకు రావడం ఆనందకరమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షాప్ ఆధ్వర్యంలో 50 సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, కర్నూల్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 25 క్రీడా శిబిరాలు నగరవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కర్నూలు జిల్లా నుంచి కూడా పెద్ద ఎత్తున యువత పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండటం యువతకు ఆదర్శమని పేర్కొంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తమ చుట్టూ ఉన్న వారికీ స్పోర్ట్స్ క్యాంపుల గురించి తెలియజేసి మరింత మందిని క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. సమ్మర్ క్యాంపులు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. తొలిసారిగా విద్యాశాఖ, యువజన సేవలు, స్పోర్ట్స్ అథారిటీ కలిసి ఒకే వేదికపై సమ్మర్ క్యాంపులను నిర్వహించడం విశేషమన్నారు. నేటి యువత చిన్న చిన్న విషయాలకే నిరుత్సాహానికి గురవుతున్న తరుణంలో, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనోధైర్యం కేవలం క్రీడాకారులకే ఉంటుందని తెలిపారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని శాప్ చైర్మన్ రవి నాయుడు సూచించారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంపులో పాల్గొంటున్న క్రీడాకారుల మెరుగైన శిక్షణ కోసం అవసరమైన క్రీడా పరికరాలను మంత్రి, ఎంపీ, శాప్ చైర్మన్‌లు క్యాంప్ ఇన్‌చార్జిలకు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ భరణి, సెక్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డి. ఎస్ . డి.వో భూపతి రావు, సాయి స్పోర్ట్స్ హాస్టల్ ఇంచార్జి కార్తికేయన్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ, క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగల్లు గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**ఘర్షణలో గాయపడిన వారిని పరామర్శించినపతి నాయుడు.**

**దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.**







**ఆదోని (పల్లె వెలుగు) :**

ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ నుండి బీజేపీలోకి చేరిన మాజీ సర్పంచ్ నాగిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో టిడిపి నాయకులు షణ్ముఖ, శేఖర్, తిక్కస్వామి గాయపడ్డారు. ఒకరికి తలకు తీవ్ర గాయం కాగా, మరో నాయకుడు శేఖర్‌పై దాడి జరగడంతో ఆయనకు గుండె సంబంధిత సమస్య తలెత్తినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకులు భూపాల్ చౌదరి హాస్పిటల్‌కు చేరుకుని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు శేఖర్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లారు. టిడిపి నాయకులపై జరిగిన ఈ దాడిని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వైయస్ఆర్సిపి నాయకుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల నియోజక వర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకుల కుటుంబాలను నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీఇషాక్ బాషా, శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు పిపి మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు ఎటువంటి ఇబ్బందులు, కష్టాలు వచ్చినా వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు శిల్పా కుటుంబం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు..

# గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా పంపిణీ చేయాలి

సిపిఎం పార్టీ నాయకులు ఆదోని.





ఆదోని ( పల్లె వెలుగు ) :

ఆదోనిలో కృత్రిమ కొరత సృష్టించి, గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, వీరారెడ్డి,పట్టణ నాయకులు వీరేష్ ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ కష్టాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరు మాట్లాడుతూ గృహ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకుని సుమారు 15 రోజుల నుండి 20 రోజులు అవుతున్నప్పటికీ ప్రజలకు గ్యాస్ సరఫరా చేయడం లేదని వారు తెలిపారు. దీంతో సింగల్ సిలిండర్ ఉన్న పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు గుర్తు చేశారు. వంట చెరుకు బయట దొరకడం లేదని వారు తెలిపారు. దీంతో గృహ వినియోగదారుల ఇండ్లలో ప్రజలు పస్తులుండే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే డొమెస్టిక్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉండటంతో కొన్ని హోటల్లో, రెస్టారెంట్లు మూతపడే పరిస్థితి ఉంది. దీని ఆసరాగా చేసుకొని కొన్ని గ్యాస్ ఏజెన్సీ వారు కృత్రిమ కురద సృష్టించి, సిలిండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వారు అన్నారు. గ్యాస్ కొరతతో పట్టణంలో కొన్ని చిన్న చిన్న హోటల్ యజమాన్యం నానా అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. కావున గ్రామీణ పట్టణ ప్రాంతాలలో గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయగలమని వారు తెలిపారు.

# ఎసిబి కి పట్టుబడిన ఇంచార్జ్ హెల్త్ ఆఫీసర్, డి ఈ ఈ బి ఎల్

అనంతపురం కార్పొరేషన్ : పల్లె వెలుగు



అంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో 25 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇంచార్జ్ హెల్త్ ఆఫీసర్, డి ఈ ఈ బి ఎల్ నరసింహ ప్రజారోగ్య విభాగపు ఎఫ్ వన్ గుమాస్తా సందీప్ చౌత సోమవారం ఎసిబి అధికారులు జరిపిన మెరుపు దాడిలో పట్టుబడ్డారు. నెల రోజులుగా ఎగ్జిబిషన్ అనుమతికై దరఖాస్తు చేసుకున్న బాలభారతి ట్రేడ్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు రఘు ప్రసాదరావును మంజూరు పత్రం కావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని హెల్త్ ఆఫీసర్ బిఎల్ నరసింహ డిమాండ్ చేశారు. ఇంచార్జ్ హెల్త్ ఆఫీసర్ బిఎల్ నరసింహ ఈ ఏడాది రిపబ్లిక్ డే పెరియడ్ ఉత్సవాలలో జిల్లా ఉత్తమ అధికారిగా అప్పటి కమిషనర్ బాలస్వామి సిఫారసుతో సత్కరించబడ్డారు. ఎసిబి డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి ఎల్ నరసింహ చార్జ్ హెల్త్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాల భారతి ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఎగ్జిబిషన్ ఏర్పాటుకై మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి కోరుతూ నెల రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అయితే ఇంచార్జ్ హెల్త్ ఆఫీసర్ బిఎల్ నరసింహ 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారన్నారు. నెల రోజులుగా మంజూరు పత్రం కై ఎగ్జిబిషన్ నిర్వాహకుడు రఘు ప్రసాదరావు తిరుగుతున్న పట్టించుకోలేదన్నారు. లంచం ముట్ట చెపితే గాని మంజూరు పత్రం ఇవ్వబోమని హెల్త్ ఆఫీసర్ నరసింహ తేల్చి చెప్పటంతో ఆయన సంప్రదించారన్నారు. సోమవారం లంచం డబ్బులు ఇవ్వటానికి ఎగ్జిబిషన్ నిర్వాహకుడు హెల్త్ ఆఫీసర్ బి ఎల్ నరసింహా ను సంప్రదించగా ఎఫ్ వన్ గుమస్తా సందీప్ చౌత కు ఇవ్వాలని సూచించారు. దీనితో గుమాస్తా సందీప్ చౌరస్తా స్థానిక డిఆర్ డిఏ ప్రాంగణంలోని ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద ప్రజారోగ్య విభాగ గుమాస్తా సందీప్ చౌత 25 వేల రూపాయలు లంచం తీసుకున్నారని తెలిపారు. అక్కడి నుంచి గుమస్తా సందీప్ చౌత నేరుగా ఇన్చార్జ్ హెల్త్ ఆఫీసర్ డి ఈ ఈ బిఎల్ నరసింహా ను కలిసి లంచం డబ్బులు అందజేశారు.

# కర్నూలు స్మార్ట్ సిటీగా మార్చడానికి నిరంతర కృషి





**6 కోట్ల రూపాయల ఖర్చుతో రైతు బజార్ విస్తరణకు భూమి పూజ**

**150 మంది రైతులకు లబ్ధి**

**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త**


**కర్నూలు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం**

**కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ను స్మార్ట్ సిటీగా మార్చడానికి నిరంతర కృషి చేస్తున్నామని రైతు బజార్ విస్తరణ భూమి పూజ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ సి - క్యాంపు రైతు బజార్ వెనుక పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త , కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు తో కలిసి రైతు బజార్ విస్తరణ కొరకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ను స్మార్ట్ సిటీగా మార్చడానికి అన్ని చర్యలు తీసుకుంటూ ఉన్నామని , అందులో భాగంగా సి - క్యాంపులో ఇప్పుడు ఉన్న రైతు బజార్ ను 150 మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా ఆరు కోట్ల రూపాయలతో విస్తరణ కార్యక్రమం మొదలు పెట్టామని తెలిపారు. ఇందులో రైతులకు అవసరమైన నీరు స్ప్రింక్లింగ్ సిస్టం , డ్రిప్ సిస్టం , పార్కింగ్ సౌకర్యం మరియు రెండు ఫ్లోర్ లతో రైతు బజార్ నిర్మాణం చేయడం జరుగుతుందని , ఈ నిర్మాణ పనులు 9 నెలల లోపు పూర్తి అయ్యేలాగా కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రైతు బజార్ ను సందర్శించారని తెలిపారు. 1999 లో తను ఏర్పాటు చేసిన , తనకి ఇష్టమైన రైతు బజార్ ను సందర్శించిన సందర్భంగా రైతులతో మాట్లాడిన తరువాత దీని విస్తరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ హామీ ఇప్పుడు నెరవేర్చడం జరుగుతుంది మంత్రి తెలిపారు. రైతు బజార్ నిర్మాణం పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి డ్రీమ్ ప్రాజెక్ట్ , పేద ప్రజలకు అత్యంత అవసరమైన మరియు కేవలం 15 రూపాయలకే మూడు పూటల కడుపునిండా భోజనం పెట్టె అన్న క్యాంటీన్ ను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు. అలాగే కర్నూలు బి - క్యాంపులో హైకోర్టు బెంచ్ మరియు అదునాతనమైన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించే చర్యలు కూడా చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ...మంత్రి టి.జి.భరత్ ఆధ్వర్యంలో కర్నూలు లో ప్రతి వారము ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతూ ఉందని అందులో భాగంగా ఈ రోజు 6 కోట్ల రూపాయలతో రైతు బజారు విస్తరణ కార్యక్రమం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. బి - క్యాంప్ లో హైకోర్టు బెంచ్ మరియు నూతన కలెక్టరేట్ నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కర్నూలుకు ఉన్న సమస్యలు కర్నూలు మెడికల్ కాలేజ్ రోడ్డు విస్తరణ , స్పోర్ట్స్ హాస్టల్ తిరుపతికి వెళ్లకుండా ఇక్కడే ఉంచటం మరియు రైతు బజార్ దగ్గర ట్రాఫిక్ సమస్య పరిష్కరించి రైతు బజార్ విస్తరణ చేయటం మొదలగునవని చేశాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి టి. జి. భరత్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నవని పార్లమెంటు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ మూర్తి , కర్నూలు మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి , మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ అజమత్ బీ , వైస్ చైర్మన్ శేషగిరి , ఇంజనీర్ రఘురామ రెడ్డి , స్థానిక నాయకులు స్వామి రెడ్డి , గున్నా మార్క్ , రైతు బజార్ ఎస్టేట్ అధికారి మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి





**రీ-ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజా సమస్యలను నిర్దేశిత గడువు (ఎస్ఎల్ఏ) దాటకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లో లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు స్వయంగా అర్జిదారులతో మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకూడదన్నారు. అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలన్నారు. సిఎంఓ కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సునీత, రామసుబ్బయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 103 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదు దారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.





నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 11-05-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 103 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాల రూపుదిద్దాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి






**ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి పీజీఆర్ఎస్ కార్యక్రమాలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి, ప్రజా ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాలను తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు ఆర్డీఓలు తప్పనిసరిగా జిల్లా కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి నెలలోని శుక్రవారాల్లో నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకే వారంలో అన్ని సమస్యలు పరిష్కరించడం సాధ్యం కాకపోవడంతో, నెలలోని అన్ని శుక్రవారాల్లో ఒకే నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా సమస్యలను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 134-ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మే నుంచి జూన్ వరకు, 135-శ్రీశైలం నియోజకవర్గంలో జూన్ నుంచి జూలై వరకు, 136-నందికొట్కూరు నియోజకవర్గంలో జూలై నుంచి ఆగస్టు వరకు, 138-పాణ్యం నియోజకవర్గంలో ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు, 139-నంద్యాల నియోజకవర్గంలో సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు, 140-బనగానపల్లె నియోజకవర్గంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు, 141-డోన్ నియోజకవర్గంలో నవంబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి శుక్రవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదరు కార్యక్రమాల రోజుల్లో ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సెలవులు వచ్చిన సందర్భంలో గురువారం లేదా శనివారం నిర్వహించే అవకాశం ఉంటుందని, అవసరమైతే సెలవు రోజుల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి మండల, మున్సిపల్, కలెక్టరేట్ అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆర్థిక, ఆర్థికేతర అంశాల్లో నంద్యాల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే స్థూల దేశీయోత్పత్తి సూచికల్లో 18వ స్థానం, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో మెరుగైన ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. మండలాల్లో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

# బీసీ భవన్ ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించండి

**బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు.**









**ఆదోని ( పల్లె వెలుగు ) :**

శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే భవనము ( బీసీ భవన్ )కొరకు కలెక్టర్,సబ్ కలెక్టర్, మరియు ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం అయినది ఈరోజు ఆదోని డివిజన్ బీ.సీ.ఫెడరేషన్ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడుఅధ్యక్షతన సబ్ కలెక్టర్, మరియు ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ కు ఆదోని రెవెన్యూ డివిజన్ నందు ఒక బీ.సీ.భవన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రం నందు దాదాపుగా 150 బీసీ కులాలు ఉన్నాయి. అలాగే మన ఆదోని డివిజన్ నందు కూడా మేజర్ గా దాదాపు 25 కులాలు ఉన్నాయి. వీరికి కనీసం ఒక మీటింగ్ హాలు గాని, ఒక లైబ్రరీ రూమ్ కానీ, స్ఫూర్తి కేంద్ర కానీ లేవు కావున శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే భవన్ (బీసీ భవనం) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. గతంలో కూడా నాలుగు ఐదు సార్లు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. కావున ఇప్పటికైనా స్పందించి బిసి.భవనం ఏర్పాటుకు 50 సెంట్లు స్థలం కేటాయించాలని డిమాండ్ చేయడం అయినది. అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. కావున బీ.సీ. భవనముకు 50 సెంట్లు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకోవడమైనది. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాష్ట్ర కురువ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డివిజన్ ఉపాధ్యక్షులు దేవిశెట్టి ప్రకాష్, దనాపురం శేషన్న, మరియు కత్తి హనుమంతరావు, తాలూకా సలహాదారులు కపటి వీరభద్ర, జాయింట్ సెక్రెటరీ,రామకృష్ణ, ఆర్ రామకృష్ణ బి.చిన్న ఈరప్ప కత్తి ప్రసాద్, మరాఠీ వెంకటేష్, సరోదే హరీష్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు క్రీడలు ఎంతో అవసరం -ఎన్ఎండి ఫయాజ్







**నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన 'పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్**

**పాల్గొంటున్న 50కి పైగా జట్లు.**

**మే 20 వరకు సాగనున్న క్రీడా సంబరం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన "పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ సోమవారం ఘనంగా ఎస్.పి.జి గ్రౌండ్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇంతటి భారీ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన పిడతల సుధాకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి సుమారు 50 జట్లు పాల్గొంటున్నాయి. నేటి నుంచి ప్రారంభమైన ఈ పోటీలు మే 20వ తేదీ వరకు ఉత్సాహంగా సాగుతాయని తెలిపారు. విజేతలకు ప్రోత్సాహకంగా భారీ నగదు బహుమతులను ప్రకటించారు ప్రథమ బహుమతి: రూ. 50,000/- (దాత: పిడతల సుధాకర్), ద్వితీయ బహుమతి: రూ. 30,000/- (దాతలు: ఏరుకలా నాగేంద్ర, ఔక్ సంపత్, గుండి ప్రేమ్), తృతీయ బహుమతి: రూ. 20,000/- (దాతలు: సింహాసనం నాగేష్, స్కైనెట్ సాయి జయంత్) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, మాజీ కౌన్సిలర్ కృపాకర్ , శరత్, జార్జ్, నాగేష్, సాయి జయంత్, అరుణ్ బేగ్ నిర్వాహకులు, క్రీడాకారులు మరియు క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొళాయి కోసం కొట్లాట

**కొళాయి కోసం బిజెపి టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ**







**ఆదోని ( పల్లె వెలుగు ) :**

గాయపడిన వారిని పరామర్శించిన గురువు కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ.ఈరోజు కుప్పగల్ గ్రామంలో నీటి కుళాయి విషయంలో టిడిపి బిజెపి నాయకుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన టిడిపి నాయకులను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మరియు కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన నాయకుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ప్రజా సమస్యలపై ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలు కాపాడాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. అలాగే మధు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శేఖర్‌ను కూడా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శేఖర్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నేవీ ఉద్యోగి విజయ్ ఆరోపణలన్నీ అవాస్తవం: వి.వి. నాయుడు ఖండన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




కర్నూలు (ప్రజా ఫిర్యాదుల విభాగం)లో నేవీ ఉద్యోగి ఏ. విజయ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు వి.వి. నాయుడు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. విజయ్ చేస్తున్న అక్రమణ ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన వాస్తవాలను మీడియా ముందుకు తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా భూ కేటాయింపు విజయ్ ప్రస్తుతం నేవీలో విధులు నిర్వహిస్తున్నారని, సర్వీసులో ఉన్న వ్యక్తికి నిబంధనల ప్రకారం భూమిని ఎలా కేటాయిస్తారని నాయుడు ప్రశ్నించారు. సాధారణంగా రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబ ఆర్థిక భరోసా కోసం భూములు ఇస్తారని, జీతం పొందుతున్న వ్యక్తికి భూమి ఇవ్వడంపై అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. పట్టా ఒకచోట.. పొజిషన్ మరొకచోటా విజయ్‌కి నన్నూరు సర్వే నెం: 1338/1 లో పట్టా ఇచ్చారని, కానీ ఆయన అక్రమంగా సర్వే నెం: 1352 లోని పట్టా భూమిని తనదిగా చెప్పుకుంటున్నారని నాయుడు వివరించారు. "1352 సర్వే నంబర్ అనేది 1938 నుంచే రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు కలిగిన పట్టా భూమి.""పట్టా ఒకచోట ఉంటే, పొజిషన్ మరొకచోట చూపించడం చట్టవిరుద్ధం. పెళ్లి ఒకరితో, కాపురం ఇంకొకరితో అన్నట్టుగా విజయ్ వ్యవహారం ఉంది" అని ఆయన ఎద్దేవా చేశారు. పేదవారి భూమి కోసం అండగా నిలబడతాం మంగలిపల్లి గ్రామానికి చెందిన బోయ నాగేష్ అనే సామాన్య కూలికి చెందిన పట్టా భూమిని అధికారులు తప్పుదారి పట్టించి విజయ్‌కి సహకరించారని వి.వి. నాయుడు ఆరోపించారు. తన బంధువులైన నాగేష్ కుటుంబం న్యాయం కోసం తనను సంప్రదించారని, కేవలం వాస్తవాలు తెలుసుకోవడానికే గతంలో ఫోన్ చేశానని, బెదిరించాననేది అవాస్తవమని స్పష్టం చేశారు. కుట్రలను తిప్పికొడతాం "మేము అక్రమాల మీద ఫైట్ చేసేవాళ్ళం కానీ, భూములు ఆక్రమించేవాళ్ళం కాదు. కావాలనే కొందరు వ్యక్తులు కుట్రపూరితంగా నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. విజయ్‌కి ఏ సర్వే నంబర్‌లో పట్టా ఇచ్చారో, అక్కడే సాగు చేసుకోవాలి. ఈ విషయంలో చట్టపరంగా పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని వి.వి. నాయుడు హెచ్చరించారు.

# రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు

**దొర్నిపాడు,మే 11 పల్లె వెలుగు న్యూస్**



రైతుపై రైతులకు ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసబ్సిడీ పై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రభుత్వము 2025-26 కాలంలో వ్యవసాయ రైతులకు పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందిఅని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి ప్రమీలతెలిపారు.అలాగే అర్హతలు, సబ్సిడీ విధానం మరియు ఎంపిక విధానాల గురించి వివరించడం జరిగింది. అర్హత:1.భూమి ఉన్న రైతులు పట్టదారులు గత మూడు సంవత్సరాలలో కనీసం మూడు పంట సీజన్లు అయినా పంట నమోదు చేసుకుని ఉండాలి. సబ్సిడీ విధానం:ఎస్సి,ఎస్టి, చిన్న,సన్నకారు మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీ.ఇతరులకు 40% సబ్సిడీ. ఉంటుందన్నారు దరఖాస్తు చేసేవిధానంఅర్హత గల రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించండి.సైట్ లో కూడా రైతులు సొంతంగా అప్లై చేసుకోవచ్చు అన్నారు అర్హత గల రైతులు 19.05.2026 లోపు దుర్గస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక విధానం,లబ్ధిదారుల ఎంపిక ఆన్లైన్ లాటరీ విధానం ద్వారా నిర్వహించడం జరుగుతుంది.పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం జాయింట్ కలెక్టర్ గారి సమక్షంలో లాటరీ నిర్వహించడం జరుగుతుందన్నారు,

# పోస్టుల భర్తీ లో వైద్యశాఖ నిర్లక్ష్యం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 11:

జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఫార్మసిస్టు పోస్టులను భర్తీ చేయడంలో వైద్యశాఖ అలసత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్యం పరిధిలో ఏళ్ల తరబడి నుండి ఫార్మసిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ఉంటుంది. మందులు ఇండెంటు పెట్టడం, ఆరోగ్య కేంద్రాలకు సరఫరా అయ్యే మందులు ఎక్స్పైర్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ సెంటర్లకు సకాలంలో మందులను సరఫరా చేయడం,వ్యాక్సిన్, టీబి మందులను ఇవ్వడంలో జాగ్రత్తలు వహించడం తదితరు అంశాలపై ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఫార్మసిస్టుల పోస్టులను భర్తీ చేయడంలో వైద్యశాఖ ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని మోత్కూరు, దీబగుంట్ల, జిల్లెల్ల, రుద్రవరం,పేరు సోముల, మాయలూరు,నారాయణపురం, టంగుటూరు,బండి ఆత్మకూరు తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫార్మసిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రాథమిక పోస్టులను భర్తీ చేయడంలో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడే విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సాత్వికకు సన్మానం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 11 :**



10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పెద్దపాటి సాత్వికను సోమవారం సన్మానించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో 595 మార్కులు సాధించిన సాత్విక మండలంలోని టాపర్ గా నిలిచింది. ఈ మేరకు అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి సాత్వికను శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణమ్మ, ఆనందమ్మ, నాగరాజమ్మ, రామేశ్వరమ్మ, రాజమ్మ, శశికళ, సునీత తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో సాత్విక మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నిర్దేశిత గడువులోపు పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారం

**ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 16 అర్జీలు**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలకు నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చాయి. అర్జీదారులచే సమస్యలను విన్నా కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జీ సిటి ప్లానర్ వెంకటరమణ, మేనేజర్ జునైద్, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలి





**పీజీఆర్ఎస్ ద్వారా 286 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును పూర్తిస్థాయిలో పరిశీలించి, వాటికి సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీదారులు సమర్పించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు అనుగుణంగా స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. అలా చేయడం ద్వారా దరఖాస్తులు తిరిగి రీఓపెన్ కాకుండా ఉండటంతో పాటు, అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం స్థాయిలో కూడా రీఓపెన్ అయిన దరఖాస్తులను స్వయంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడం లేదా సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. జిల్లాలో మొత్తం 5,306 దరఖాస్తులు రీఓపెన్ కాగా, వాటిలో 5,064 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న 242 దరఖాస్తులపై సంబంధిత అర్జీదారులతో నేరుగా మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 171 దరఖాస్తులు రీఓపెన్ కాగా, అందులో 166 దరఖాస్తులు పరిష్కరించామని, మిగిలిన 5 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో రీఓపెన్ అయిన అన్ని దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించినట్లు వెల్లడించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు 1) ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పాలసాగరం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ గత ఆరు నెలలుగా పనిచేయడం లేదని గ్రామస్తుడు ఫిర్యాదు చేయగా, తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. 2) నంద్యాల పట్టణంలోని దేవనగర్‌కు చెందిన బి. నాగమణి తన భర్త అనారోగ్యంతో మరణించడంతో వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 3) నంద్యాల పట్టణంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన ఎస్. గోవిందస్వామి కాలనీలో ఉన్న భారీ వృక్షాల కొమ్మలు వర్షాల కారణంగా హై వోల్టేజ్ విద్యుత్ తీగలపై పడే ప్రమాదం ఉందని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి







**ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) మధుసూదన్ రెడ్డి**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారుల కు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందని, ఈ వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తక్షణమే విరమించుకోవాలి

**సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్**

**కేసముద్రం, మే 11 పల్లె వెలుగు :**



సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సెంటర్లో కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడు ప్రతులను సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కార్మిక హక్కుల్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి కార్మికులకు, రైతులకు, ప్రజలకు వ్యతిరేకంగా పాలనను కొనసాగిస్తూ నాలుగు లేబర్ కోడలుగా చేసి పని గంటలు పెంచి వేతనాలు తగ్గించే కార్మిక హక్కుల్ని హరించే విధంగా, బడా పెట్టుబడి దారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను చేస్తూ కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక ప్రజ ఓట్లతో గద్దెనెక్కి కార్మికులకే వెన్నుపోటు పొడుస్తున్న నాయకులను ప్రజలు, కార్మికులు సహించబోరన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వానికి వంతపాడుతున్న ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు వ్యతిరేకమైన కార్మిక చట్టాలను అమలు చేయకుండా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, మంగీలాల్, బిక్షపతి, శ్రీనివాస్, రవి, ప్రకాష్, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు సింహ స్వప్నంలా మారుతా



అవినీతిపరుల ఆట కట్టిస్తా. నేషనల్ యాంటీ కరప్షన్ ప్రెసిడెంట్ బడేసా నాయుడు.

నేషనల్ యాంటీ కరప్షన్ జనరల్ బాడీ సమావేశము మరియు నూతన కమిటీ ఎన్నిక.



**ఆదోని (పల్లె వెలుగు) :**

నేషనల్ యాంటీ కరప్షన్ జాతీయ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ రాజేష్ శుక్లా ఆదేశాల మేరకు, జాతీయ మహిళా సెక్రటరీ రోజా షేక్ మరియు స్టేట్ ప్రెసిడెంట్ బడేసా నాయుడు ఆధ్వర్యంలో స్టేట్ ఇన్చార్జి టీజే ప్రకాష్ రావు అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం ఎమ్మిగనూరు పట్టణంలోని కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం మరియు నూతన కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. రోజా షేక్ మాట్లాడుతూ నేషనల్ యాంటీ కరప్షన్ అనే కుటుంబంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, కొత్తగా సభ్యులను చేర్పించి సంస్థను ముందుకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. గతంలో కొందరు సంస్థ పేరును అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అధికారులను వ్యాపారస్తులను బెదిరించి అక్రమ వసూళ్లకు, అక్రమ చందాలకు పాల్పడినట్లు తెలిసి వారిని సంస్థ నుండి తొలగించామని తెలిపారు. అక్రమార్కులకు ఇక్కడ చోటు ఉండదని కేవలం నీతి నిజాయితీపరులకు మాత్రమే చోటు ఉంటుందని ఆమె పరోక్షంగా సభ్యులను హెచ్చరించారు. స్టేట్ ప్రెసిడెంట్ బడేసా నాయుడు మాట్లాడుతూ నేషనల్ యాంటీ కరప్షన్ అనే సంస్థ కేంద్ర ప్రభుత్వ సంస్థ కు సంబంధించిన నీతి అయోగ్ ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఇందులో అన్ని రాష్ట్రాల లో సుమారుగా వేలల్లో సభ్యులు ఉన్నారని,అలాగే మన రాష్ట్రంలో కూడా ఉన్నతమైన భావాలను కలిగిన సభ్యులను చేర్చి సంస్థను మరింత పటిష్ట పరచాలని ఆయన సభ్యులను కోరారు. గతంలో కొందరు సంస్థ పేరును అడ్డుపెట్టుకొని అక్రమ కార్యకలాపాలకు అక్రమ వసూళ్లకు పాల్పడ్డట్టు తెలిసి వారిని సంస్థ నుండి తొలగించినట్టు తెలిసిందని అన్నారు. కానీ నేను గత సంవత్సరం అక్టోబర్ లో ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టానని అంతకు ముందు ఏం జరిగిందో నాకు తెలియదు కానీ నేను వచ్చిన తర్వాత పదవులు మారాలి, పద్ధతులు మారాలి అలా కాదని అవినీతిని ప్రోత్సహించే ఏ ఒక్క సభ్యుడిని కూడా ఉపేక్షించనని ఆయన ఘాటుగా హెచ్చరించారు. అతి త్వరలో ఎమ్మిగనూరులో నేషనల్ యాంటీ కరప్షన్ శాశ్వత కార్యాలయానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేస్తామని మీడియా ముఖంగా వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. స్టేట్ ఇంచార్జ్ టీజే ప్రకాష్ రావు మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ పొందిన వారు,నిరుద్యోగులు, సంస్థ పట్ల అభిలాష కలిగిన యువతీ, యువకులు తమ పనులు, ఉద్యోగాలు చేసుకుంటూ కొంచెం సమయం కేటాయించి అవినీతిని అంత మొందించడానికి ప్రతి ఒక్కరూ నేషనల్ యాంటీ కరప్షన్ లో సభ్యులుగా చేరి అవినీతిని పారద్రోలుటకు కంకణ బద్ధులై పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా సోగనూరు జి దస్తగిరిని, స్టేట్ సెక్రటరీగా కేవీస్ ప్రసన్నకుమార్ ను, జిల్లా సెక్రటరీగా నస్రుద్దీన్ ను ఎన్నుకోవడం జరిగింది . నూతనంగా కమిటీలో ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ జాతీయ మహిళా సెక్రటరీ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఇంచార్జ్ లు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఈ పదవులను ఇవ్వడం చాలా సంతోషమని అలాగే ఈ పదవుల ద్వారా తమపై మరింత బాధ్యత పెరిగిందని తమకు ఇచ్చిన పదవులను స్వలాభం కోసం, బందు ప్రీతి కోసం ఉపయోగించామని నిజాయితీగా బాధ్యతలు నిర్వహిస్తామని, సర్వదా మేము అందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమం చివర్లో సభ్యులందరూ అవినీతి అంతం మా పంతం, అవినీతిరహిత సమాజం మా ధ్యేయం అంటూ నినదించారు. తరువాత ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ అధికారుల్లో,ఇంకా మరెక్కడయినా అవినీతి జరిగినా అవినీతిని అంతమొందించడానికి,అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి తాము ఎల్లప్పుడూ పాటు పడతామని భవిష్యత్తు తరాలకు అవినీతి రహిత సమాజాన్ని నిర్మిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు,రిటైర్డ్ లెక్చరర్ సుదర్శన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ సోమన్న ,రిటైర్డ్ ఎమ్మార్వో వర్మ, ధర్మ గుణ, రబియా, జిలాన్, చంద్ర శేఖర్, రమణ, ఛాయా వీరేష్, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# జనరద్దీ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

## -కమిషనర్ చల్లా ఓబులేసు







**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో జనరద్దీ ఎక్కువగా ఉండే రైతు బజార్లు, మార్కెట్ యార్డులు, పూల బజార్ వంటి ప్రాంతాల్లో పరిశుభ్రతపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల బజార్, సి. క్యాంపు రైతు బజార్, వినాయక ఘాట్ వద్ద కే.సీ. కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో నిత్యం జనరద్దీ ఉండే ప్రజా సమూహ ప్రాంతాల్లో పరిశుభ్రత పనులపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలన్నారు. ప్రతి రోజూ ఉదయం సందర్శించి, ప్రత్యేక సిబ్బందిని నియమించి విధులు కేటాయించాలని సూచించారు. కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ ట్రాలీలలోనే వ్యర్థాలను వేసేలా నిర్వాహకులకు, వ్యాపారస్తులకు చైతన్యం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. స్వచ్ఛత పనుల విషయంలో ప్రభుత్వ ఆదేశాల అమలులో నిర్లక్ష్యంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. స్వచ్ఛత పట్ల సిరియస్ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జిలానీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన అమలాపురం ఉత్సాహంగా వ్య.కా.స రాష్ట్ర మహాసభలు

**అమలాపురం రూరల్ ( కోనసీమ ) : పల్లె వెలుగు :**



వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 30వ మహాసభలు అమలాపురం పట్టణంలో సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎర్రజెండాలతో పట్టణ వీధులు రెపరెపలాడాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సాయంత్రం ఈదరపల్లి వంతెన నుంచి మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వేలాదిమంది వ్యవసాయ కార్మికులు తమ డిమాండ్లను నినదించారు. ఈ మహా ప్రదర్శనలో కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్, అధ్యక్షులు ఏ విజయ రాఘవన్, అఖిల భారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే లోకనాథం వి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు గడాల సుబ్రమణ్యం చైతన్య అగ్ర భాగాన నిలిచి ప్రదర్శన ముందుకు నడిపించారు. 30వ కవాతు చేశారు. మహాసభలు సందర్భంగా 30 జండాలతో రెడ్ సారీ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాదిమంది కార్మికులతో ఎదరపల్లి వంతల నుంచి మెయిన్ రోడ్డు మీదగా గణేష్ స్థలం వరకు నిర్వహించిన మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు అత్యధిక మంది జనాభా హాజరవడంతో గడియారం స్తంభం సెంటర్ వ్యవసాయ కార్మికులతో కిటకిటలాడింది.

# కొత్తూరు సుబ్బరానికి 2.64 లక్షలు విరాళం



**పల్లె వెలుగు పాణ్యం .**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 2 లక్షల 64 వేలు విరాళంగా దాతలు సోమవారం ఇచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కర్నూలు పట్టణం రాఘ మయూరి నందు గల శివకుమార్ రమాదేవిల కుమారుడు, కోడలు వి.ఎస్.ఎన్ యశ్వంత్, తేజశ్విని వారి కుటుంబ సభ్యులు స్వామివారికి 1 కేజీ వెండి మొక్కుబడిగా గాను, వాటి నిమిత్తము 2 లక్షల 64 వేల రూపాయలు ఏపీజీబీ నందివర్గం బ్యాంక్ నుండి ఫిక్స్ డిపాజిట్ రూపంలో విరాళంగా ఇచ్చి వాటి నుండి ప్రతి సంవత్సరమునకు వచ్చు వడ్డీ ఆలయ అభివృద్ధికి తోడ్పడే విధంగా విరాళం ఇచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రములతో సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నారాయణస్వామి గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నేడే హనుమత్ జయంతి





**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రంలోని పడమటి వీధిలో వెలసిన శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం (మే 12న) హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా రేపు ఉదయం 4 గంటలకే స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం, పూల అలంకరణ మరియు ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. ఉదయం 10:45 గంటలకు మన్యుసూక్త, పురుషసూక్త, దుర్గాసూక్త, సుదర్శన, లక్ష్మీగణపతి మరియు నవగ్రహ హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయి. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి గ్రామ ఉత్సవం జిల్లేళ్ల వారి కోలాటం బృంద ప్రదర్శనలతో కోలాహలంగా సాగనుంది. రాత్రి 8 గంటలకు తువ్వపల్లె బృందం వారిచే చెక్క భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు వారణాసి గోపిశర్మ, ఆంజనేయస్వామి వారి భక్త బృందం ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు భక్తులందరూ తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

# పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం









**కేసముద్రం, మే 11**

99 రోజుల ప్రజా పాలన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలలో మొదటి రోజు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో వేసవి శిక్షణ శిబిరాన్ని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చక్కని శిక్షణ తీసుకొని వివిధ రకాల స్కిల్స్ నేర్చుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో అనవసర తిరుగుళ్ళు, ఎండ దెబ్బ బారీనా పడకుండా పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నేర్చుకోవడం ద్వారా ప్రత్యేక స్కిల్స్ నేర్చుకోవడానికి అవకాశం ఉందన్నారు. మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, సమావేశ అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని తమ స్కిల్స్ నేర్చుకోవడానికి డ్రాయింగ్ అండ్ రైటింగ్, ఇండోర్ గేమ్స్ మొదలగు వాటిని నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్, స్టేషనరీ అందించడం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ మంజుల, మండలం లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, చంద్రశేఖర్, రాజశేఖర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయం కోసం కేటాయించిన భూమి దేవాలయానికే దక్కాలి




**తాళ్లపూసపల్లి గ్రామ పెద్దల డిమాండ్.**

**కేసముద్రం, మే 11 . పల్లె వెలుగు :**

తాళ్లపూసపల్లి గ్రామంలో నెలకొన్న స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కోసం కేటాయించిన భూమిని కొందరు బ్రాహ్మణులు ఆక్రమించాలని చూస్తున్నారని, ఆ భూమిని వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటే చూస్తూ ఊరుకోమని గ్రామ పెద్దలు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల కిందట దేవాలయం కోసం కేటాయించిన భూమి కొందరు వ్యక్తిగత అవసరాల కోసం ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. ఈ భూమి దేవాలయ అభివృద్ధి కోసమే కేటాయించాలని, దీని కోసం ఎక్కడికైనా వెళ్తామన్నారు. సోమవారం బ్రాహ్మణులు పెట్టిన అక్రమ కేసుపై కోర్టుకు హాజరైన గ్రామ పెద్దలు రావుల రవిచంద్ర రెడ్డి, గొర్రె వెంకన్న, బండి శ్రీను, గొడిశాల వెంకన్న, నరేటి కొమురయ్య, నార్ల రమేష్, మాచర్ల రాములు తదితరులు పై విధంగా డిమాండ్ చేశారు.

# ఎస్సీ హోదా కోసం కదం తొక్కిన దళిత క్రైస్తవులు










**వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించిన దళిత క్రైస్తవులు**

**తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన దళిత క్రైస్తవులు**

**సహనం కోల్పోతే ఇక సమరమే దళిత ప్రజాసంఘాలు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11**

క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించాలని కోరుతూ.సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గ పాస్టర్ల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాదిమంది దళిత క్రైస్తవులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేశారు. ముందుగా దళిత క్రైస్తవులు, దళిత సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టణంలోని యం.బి.చర్చి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పురవీధులను నినాదాలతో హోరెత్తించారు. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం టౌన్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ ఎలీషా,రూరల్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ యోహాను, ఎం.బి.యెరూషలేము చర్చి పాస్టర్ రెవరెండ్ జయరాజు బండెల ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన జరిగింది. మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి తహశీల్దార్ బి. శ్రీనివాసులు కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... దళితులు క్రైస్తవం, ఇస్లాం మతం మారినంత మాత్రాన కులం మారడం లేదని, సామాజిక అసమానతలు తొలగిపోలేదని చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో గౌరవ సుప్రీంకోర్టు చర్చికి వెళ్లే దళితులకు రిజర్వేషన్ల వర్తించవని, ఎస్సీ కోల్పోతారని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. దళితులకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడంలేదని ప్రశ్నించారు. దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అగ్రకులాలు మతం మారితే వారి కులం మారదు, ఎస్టీలు సైతం మతం మారితే ఎస్టీలుగానే పరిగణిస్తున్నప్పుడు దళితులకు మాత్రమే ఈ షరతు విధించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన చెందారు. నాడు గుడిలోకి రానివ్వకుండా, నేడు చర్చికి పోనివ్వకుండా చేస్తున్నారు. మేము ఏ దేవుని మొక్కాలని ప్రశ్నించారు.ఎస్సీలు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు.1950 లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తరంలోని వివక్షాత్మక నిబంధనలను రద్దు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచారణకు రాజ్యాంగ పెంచుకు పంపాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించేలా అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఎస్సీ హోదాపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తే. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సహనం కోల్పోతే సమరానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దళిత క్రైస్తవులపై దాడులు జరిగితే సహించేది లేదని, మౌనం వీడి దళిత క్రైస్తవులు సత్తాను చాటుతామన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్), మాల మహానాడు, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసిసి), సిపిఐ,వైయస్సార్సీపి, ఎం.ఈ. ఎఫ్,న్యాయవాదులు, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి), రన్ ఫర్ జీసస్ కమిటి, దళిత రచయితల సంఘం (దరసం), జై భీమ్ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎంపీజే, పూలే - అంబేద్కర్ ఐడియాలజీ కమిటి, బి.ఎస్.ఎస్., పూలే,అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి, ఆంధ్రప్రదేశ్ దళిత వాడల అభివృద్ధి కమిటి ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. దళిత క్రైస్తవ ఉద్యమానికి, పాస్టర్ల కమిటీకి సంఘీభావం తెలియజేసి మద్దతును ప్రకటించారు.

# భవన నిర్మాణ అనుమతులు ఇక మరింత సులభం






**ఏపీడీపీఎంఎస్ 2.0తో వేగవంతమైన సేవలు**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

భవన నిర్మాణాలు, లేఅవుట్లకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మరింత సులభతరం చేసినట్లు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని కర్నూలు నగరపాలక సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన పురపాలక, నగరపాలక సంస్థల ప్రణాళికా సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్లకు ఏపీ పట్టణాభివృద్ధి శాఖ ప్రవేశపెట్టిన ఏపీడీపీఎంఎస్ 2.0 ఆన్లైన్ విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్యా, ప్రసాద్, సంజయ్ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొత్త విధానంలోని ముఖ్యాంశాలను విపులంగా వివరించారు. తాజా ఆన్లైన్ విధానం ద్వారా ఇళ్లు, అపార్ట్మెంట్లు, వాణిజ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను సులభంగా దరఖాస్తు చేసి, వేగంగా పొందవచ్చని తెలిపారు. అలాగే భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు అవసరమైన లేఅవుట్ అనుమతులను కూడా ఆన్లైన్ ద్వారానే పొందే విధంగా వ్యవస్థను రూపొందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఏపీడీపీఎంఎస్ 2.0 ద్వారా నిర్మాణ, లేఅవుట్ అనుమతుల జారీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారిందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు నుంచి అనుమతి వరకు అన్ని సేవలను పొందవచ్చన్నారు. ఈ విధానం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రాంతీయ సంచాలకులు కెఎండీ ఇసాక్, ఇంచార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, కుడా పీఓలు బి. విజయ్ భాస్కర్, యూ. మోహన్ కుమార్, ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్యా, క్రెడాయ్ చైర్మన్ గోరంట్ల రమణ, క్రెడాయ్ అధ్యక్షుడు జె. సురేష్ కుమార్, లెస్సా చైర్మన్ మురళీ మోహన్ రావు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

# జలధార -జలహారతి పనులు వేగవంతం చేయాలి





**పెండింగ్ ప్రతిపాదనలు వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఆదేశం.**

**ఉపాధి హామీ లక్ష్య సాధనపై ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.**

**స్వర్ణగ్రామం - స్వర్ణవార్డు సర్వే పనులు వేగవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో అమలవుతున్న జలధార – జలహారతి పనులను వేగవంతం చేసి, మంజూరైన అన్ని పనులను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జలధార – జలహారతి, స్వర్ణగ్రామం – స్వర్ణవార్డు సర్వేల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2,862 పనులను గుర్తించగా, వాటిలో 2,124 పనులకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 1,622 పనులు గ్రౌండింగ్ అయి అమలులో ఉన్నాయని, ఇంకా ప్రారంభం కాని 493 పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇకపై కొత్త ప్రతిపాదనల కంటే మంజూరైన పనుల అమలు, పూర్తి ప్రక్రియపైనే దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చాగలమర్రి, వెలుగోడు, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, ఆళ్లగడ్డ, రుద్రవరం, గడివేముల, పగిడ్యాల, పాములపాడు, బేతంచెర్ల, ఆత్మకూరు మండలాల్లో గుర్తించిన అన్ని పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ప్యాపిలి, డోన్, పాణ్యం మండలాల్లో అధిక సంఖ్యలో పనులు ఇంకా కలెక్టర్ లాగిన్‌కు అప్‌లోడ్ చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే చెరువులు, గ్రామ ప్రణాళికలు సిద్ధమైనప్పటికీ నీటి సంరక్షణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. స్వర్ణగ్రామం – స్వర్ణవార్డు కార్యక్రమంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఈ–కేవైసీ, వాట్సాప్ గవర్నెన్స్, సిబ్బంది హాజరు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో రోజువారీ లక్ష్యం 1.05 లక్షల శ్రామికులు కాగా ప్రస్తుతం 60 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారని, మిగిలిన లక్ష్య సాధనపై ఎంపీడీఓలు దృష్టి సారించాలని సూచించారు. కొలిమిగుండ్ల, బనగానపల్లి, పాములపాడు, అవుకు మండలాల్లో పనితీరు తక్కువగా ఉందని, వెంటనే పురోగతి మెరుగుపర్చాలని కలెక్టర్ ఆదేశించారు.

# హనుమాన్ శోభాయాత్రకు కట్టుదిట్టమైన భద్రత







**ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల పట్టణ కేంద్రంలో రేపు జరగనున్న హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, యాత్ర ప్రశాంతంగా సాగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రూట్ మ్యాప్ పరిశీలన: శోభాయాత్ర ప్రారంభ ప్రదేశం నుండి చివరి వరకు గల ప్రధాన కూడళ్లు మరియు సున్నితమైన ప్రాంతాలను ఎస్పీ గారు స్వయంగా సందర్శించారు. ఊరేగింపు సాగే మార్గాల్లో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా : యాత్ర సాగే పొడవునా సీసీటీవీ కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాక ప్రతి అంశం డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కంట్రోల్ రూమ్ సందర్శించి సిబ్బందికి దిశానిర్దేశం చేయడం జరిగింది. సిబ్బందికి దిశానిర్దేశం : విధుల్లో ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు విన్నపం: శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, పట్టణ ప్రజలు మరియు భక్తులు పోలీసులకు సహకరించాలని జిల్లా ప్రజలను ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అస్రార్ భాష, ఎస్ ఐ సురేష్ ,శోభాయాత్ర నిర్వాహకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ, మినరల్ వాటర్ బాటిళ్లు సరఫరా

**ఎండల దృష్ట్యా కూలీలు జాగ్రత్తలు పాటించాలి.**

**బిచ్యా నాయక్ తండా సర్పంచ్ రవి నాయక్**

**కేసముద్రం, మే 11 . పల్లె వెలుగు:**



ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలని, శరీరంలో గ్లూకోజ్ స్థాయి తగ్గకుండా ద్రవ పదార్థాలు తీసుకోవాలని బిచ్యా నాయక్ తండా సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ ఉపాధి హామీ కూలీలకు సూచించారు. సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం ఏపీవో యాకాంబరం సమక్షంలో కేసముద్రం మండలం లోని బిచ్య నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ తండ, బిచ్యనాయక్ తండ, హరిచంద్రు తండాలకు చెందిన సుమారు 300 మంది ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్ ఆధ్వర్యంలో మజ్జిగ, మినరల్ వాటర్ బాటిళ్లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మేట్ నరేష్, సన్నీ దేవల్, సుమన్, గ్రామ పంచాయతీ సిబ్బంది రవి, సోమ్లా, మారు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల దందాను అరికట్టలేని అధికారులు



**సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్**

**కేసముద్రం, మే 11. పల్లె వెలుగు:**



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సమీపంలో జరుగుతున్న దళారుల దందాను మార్కెట్ అధికారులు అరికట్టలేక పోతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ విమర్శించారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ దన్నసరి సొసైటీ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా మార్కెట్ తో పాటు వివిధ గ్రామాలలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. కాంటాలు పెట్టిన బస్తాలను రవాణా చేసేందుకు లారీలు లేక, గన్ని సంచుల కొరత వల్ల రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపుల పడాల్సి వస్తుందన్నారు. రైతులు పండించిన పంటను విక్రయించేందుకు తీసుకు వస్తున్న సమయంలో కొంతమంది దళారులు మార్కెట్ కు వెళితే ఆలస్యంతో పాటు రోజుల తరబడి పడిగాపులు పడాల్సి వస్తుందని మాయమాటలు చెప్పి రైతుల సరుకులను మార్కెట్ బయటనే కొనుగోలు చేసి జీరో దందా నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల మార్కెట్ ఆదాయానికి గండిపడడమే కాకుండా, తేమ సాకు చూపుతూ ధర తగ్గిస్తూ, వేబ్రిడ్జిల వద్ద తూకం వేసి మిల్లులకు, ట్రేడింగ్ కంపెనీలు తీసుకొని వచ్చిన ట్రాక్టర్ల నుంచి 30 కేజీల మక్కలను తరుగు పేరుతో కోత విధిస్తూ దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా నగదు డబ్బులు కావాలంటే ఒక్క శాతం డబ్బులను కట్ చేస్తూ, లేకపోతే వాయిదా పద్ధతిలో చెక్కులను ఇస్తూ బ్యాంకుల చుట్టూ రైతులను ప్రదక్షణాలు చేయిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తతంగం జరుగుతున్న మార్కెట్ అధికారులు కళ్ళున్న కబోది లాగా వ్యవహరించడం సిగ్గుచేటనీ, ఈ విషయంపై మార్కెట్ అధికారులు చర్యలు తీసుకుపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ దందా అంతా మార్కెట్ అధికారుల కనుసన్నలలో జరుగుతుందా అని అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే మార్కెట్ అధికారులు చొరవ చూపి జీరో దందాను అరికట్టి, రైతులను మోసం చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వేం అభినందన సభకు భారీ ఎత్తున తరలిరండి

## -మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**కేసముద్రం, మే 11. పల్లె వెలుగు :**



రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికై మొదటి సారిగా మహబూబాబాద్ ప్రాంతానికి విచ్చేయుచున్న సందర్భంగా నిర్వహించే వేం నరేందర్ రెడ్డి సన్మాన, అభినందన సభకు కేసముద్రం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వేం అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో మంగళవారం వేం నరేందర్ రెడ్డికి సన్మాన, అభినందన సభ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టీసీ అథారిటీ సభ్యులు రావుల మురళీ, నాయకులు నీలం దుర్గేశ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, భానోత్ చిన్న వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కాంగ్రెస్ నాయకులు పోకల శ్రీనివాస్, బనిశెట్టి వెంకటేశ్, భానోత్ బాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంత రావు, ఎండీ అయ్యూబ్ ఖాన్, కౌన్సిలర్లు తరాల వీరేష్ యాదవ్, ధారావత్ కిషోర్, బద్య నాయక్, అంగోత్ బాల, వల్లాందాసు రవి, భానోత్ బాలునాయక్, కనుకుల రాంబాబు, ఎండీ తాజుద్దీన్, శ్రీరామ్ కిరణ్, షేక్ ముజ్జు, ఎండీ నయీం, రషీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, మే 11 . పల్లె వెలుగు :**

సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం, ఇతర వేదికల ద్వారా ప్రజల సమస్య పరిష్కారం నిమిత్తం సామాన్య ప్రజలు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తక్షణమే పరిష్కరించి నివేదికను సమర్పించాలని, తమ పరిధిలో లేని పక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంతో పాటు తొర్రూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి వచ్చిన ప్రజావాణి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాకేష్, మహబూబాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న ప్రజావాణి ప్రక్రియ యాప్ విధానాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ ను అడిగి తెలుసుకుని స్వయంగా పరిశీలించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి 58, పంచాయతీరాజ్ 14, డిఆర్డిఓ 12, హౌసింగ్, డబుల్ బెడ్ రూమ్ 24, మున్సిపల్ 9, మొత్తం అన్ని విభాగాలలో కలిపి 133 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 9 దరఖాస్తులు వచ్చాయని ఆర్డీవో క్రిష్ణవేణి తెలిపారు. తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చాయని ఆర్డిఓ గణేష్ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సత్వర సేవలు అందించాలనే మంచి ఉద్దేశంతో ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందువలన ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారు

**సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు**

**జాతీయ ఆత్మగౌరవంపై రాజీ పడకూడదని పిలుపు**

**సర్దార్ పటేల్ సేవలను కొనియాడిన ప్రధాని**

**సోమనాథ్, మే 11 . పల్లె వెలుగు :**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పై తీవ్ర విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణాన్ని నెహ్రూ వ్యతిరేకించారని ఆరోపించారు. జాతీయ ఆత్మగౌరవం కంటే బుజ్జగింపు రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చే శక్తులు ఇప్పటికీ దేశంలో ఉన్నాయని పేర్కొంటూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951లో జరిగిన సోమనాథ్ ఆలయ పునఃప్రతిష్ఠ భారతదేశ స్వతంత్ర నాగరిక స్పృహకు ప్రతీకగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యానంతరం ఆలయ పునర్నిర్మాణానికి అంకితభావంతో కృషి చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సేవలను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. "500కు పైగా సంస్థానాలను ఏకం చేసి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన సర్దార్ పటేల్, సోమనాథ్ పునర్నిర్మాణం ద్వారా మన ప్రాచీన వైభవాన్ని తిరిగి పొందుతున్నామనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారు" అని మోదీ పేర్కొన్నారు. అయితే ఈ మహత్తర కార్యానికి నెహ్రూ నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని ఆరోపించారు. "సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్ ఎంతో కృషి చేసినా, వారికి నెహ్రూ జీ నుంచి వ్యతిరేకత వచ్చిందన్న విషయం అందరికీ తెలుసు. ఆ వివరాల్లోకి ఇప్పుడు వెళ్లడం లేదు. కానీ సర్దార్ పటేల్ సంకల్పం ముందు ఏదీ నిలవలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ చారిత్రక అంశాన్ని ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో ముడిపెడుతూ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "జాతీయ ఆత్మగౌరవం కంటే బుజ్జగింపు రాజకీయాలను ముందుకు పెట్టే శక్తులు ఇప్పటికీ ఉన్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం సమయంలో కూడా ఇదే తరహా వ్యతిరేకత కనిపించింది" అని అన్నారు. సంకుచిత రాజకీయాలను దాటి దేశం అభివృద్ధి, వారసత్వాన్ని కలిపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కట్టుబడి పనిచేస్తోందని ప్రధాని తెలిపారు. కాశీ విశ్వనాథ్ ధామ్, మహాకాల్ మహాలోక్, కేదార్‌నాథ్ ఆలయం పునర్నిర్మాణ ప్రాజెక్టులను ఉదాహరణగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమాలు కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడానికే కాకుండా, రాబోయే వెయ్యేళ్ల భారత నిర్మాణానికి స్ఫూర్తినిచ్చే వేడుకలని అభివర్ణించారు. అంతకుముందు ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో జరిగిన కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దేశ శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

# ధాన్యం కొనుగోళ్లపై తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ మే 11 . పల్లె వెలుగు :**



నకిరేకల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్న పేట మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు, రోజువారీ కొనుగోళ్లు, రైస్ మిల్లులకు తరలింపు, రైతులకు చెల్లింపులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి అని తెలిపారు.గన్నీ బ్యాగులు, తేమ కొలిచే మీటర్లు, తూకం యంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూసుకోవాలి అని సూచించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. రైతు కష్టానికి సరైన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి. ఏ రైతుకూ అన్యాయం జరగకుండా చూడటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ , జిల్లా పౌరసరఫరాల అధికారులు , వివిధ మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏడి ,ఏవో లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ఐకెపి, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం



**సూర్యాపేట మే 11 . పల్లె వెలుగు :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4 వ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హెదీమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో ఈనెల 12 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు,పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని,సాయి కృష్ణ,పురం నాగరాజు, నాతాల కృష్ణారెడ్డి, దంతాల కొండల నాయుడు, కక్కిరేణీ పద్మ,కోటగిరి రమేష్,పల్లవి, పద్మజ,తోట లక్ష్మి,నాగలక్ష్మి, మద్దేకుంట్ల లావణ్య, సతీష్, అన్నపూర్ణ, అరుణ, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి: మల్లు నాగార్జున రెడ్డి

**సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా**

**సూర్యాపేట కలెక్టరేట్ మే 11**



ఐకెపి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందుపెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 50 రోజులు గడుస్తున్న నేటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు గన్ని బ్యాగుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం కాంటాలు వేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రైతులకు డబ్బులు ఆకౌంట్ లో వెయ్యాలన్నారు. క్రాంతాలు పూర్తి అయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. పరుగు పేరుతో క్వింటాకు మూడు నుండి ఐదు కిలోలు ధాన్యాన్ని తీసివేయటం కరెక్ట్ కాదన్నారు.ఐకెపి కేంద్రాలకు సరిపడా లారీలు రాకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా జిల్లావ్యాప్తంగా వేలాది ఎకరాల్లో కాంటాలు వేసిన వరిధనం పూర్తిగా తడిసిందని వాటిని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఐకెపి కేంద్ర నిర్వాహకులు కొద్దిమంది మిల్లర్లతో కుమ్మక్కై కావాలనే ధాన్యం ఎగుమతులలో జాప్యం చేస్తున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇటీవల మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని మొక్కజొన్న పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దండ వెంకటరెడ్డి, దేవారం వెంకటరెడ్డి, కొప్పుల రజిత, షేక్ సైదా, దండ వెంకటరెడ్డి, అవేరే అప్పయ్య, శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, వజ్జా శ్రీనివాస్, ధనియాకుల శ్రీకాంత్, వల్లపు దాసు సాయికుమార్, వీరబోయిన రవి, పులుసు సత్యం, మురళి, తుమ్మ సతీష్, కిన్నెర వెంకన్న, సామ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వైసీపీ మాజీ సర్పంచ్

**టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు**

**కూడేరు మండలంలో భూ దోపిడీ.. నోటీసులు లేకుండానే ఆన్‌లైన్ రికార్డుల తారుమారు -దూళంవారిపల్లిలో భూ మాఫియా దౌర్జన్యం.. న్యాయం చేయాలంటూ వినతి -అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు -మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**





**మంగళగిరి, మే 11. పల్లె వెలుగు:**

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం క్రొత్తమాధవరం గ్రామానికి చెందిన నరసింహులు సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సుమారు 40 సెంట్ల ప్రభుత్వ భూమిని (దీని విలువ సుమారు 2 కోట్ల రూపాయల పైమాటే) మాజీ వైసీపీ సర్పంచ్ అక్రమంగా ఆక్రమించుకోవడం జరిగింది. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు కానీ, పత్రాలు కానీ లేకుండానే ఈ స్థలంలో శాశ్వత కట్టడాలు నిర్మించి, వాటిని అద్దెలకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా, పక్కనే ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను కూడా అడ్డగోలుగా విక్రయిస్తున్నారు. సదరు ఆక్రమిత స్థలానికి సంబంధించి ఎటువంటి డాక్యుమెంట్లు లేవని ఎమ్మార్వో గారు, అలాగే ఆ కట్టడాలకు ఎటువంటి ఇంటి పన్నులు చెల్లించడం లేదని పంచాయతీ కార్యదర్శి గారు ఇప్పటికే లిఖితపూర్వకంగా ధృవీకరించారు. అధికారుల నుండి ఎటువంటి సహకారం అందకపోయినా, ఈ మాజీ సర్పంచ్ నకిలీ అనుబంధ సర్టిఫికేట్లు, ఫోర్జరీ సంతకాలతో కూడిన నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి, కోర్టు నుండి తాత్కాలిక స్టే తెచ్చుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధలకు అర్జీ ఇచ్చి అభ్యర్ధించారు.అనంతపురం జిల్లా కూడేరు మండలం కమ్మూరు గ్రామానికి చెందిన లక్ష్మీకాంతమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి ఎం. ఎర్ర సుబ్బన్నకు 2007 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే నంబర్ 495/3 లో 5 ఎకరాల డి-పట్టా భూమిని మంజూరు చేసింది. అయితే తన తండ్రి అనారోగ్యంతో 08/02/2025న మరణించిన తర్వాత తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే స్థానిక వీఆర్వో, ఎమ్మార్వోలు కుమ్మక్కై ఆ భూమిని ఆన్‌లైన్‌లో ఇతరుల పేరు మీద నమోదు చేశారు. తమ తెలియకుండానే మహమ్మద్ బాషా (05 సెంట్లు), పూజారి ప్రసాద్ (2.45 ఎకరాలు) పేర్లతో ఆన్‌లైన్ రికార్డులను మార్చారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా, ఆర్డీవో కోర్టులో అప్పీల్ వేసినా ఫలితం లేకుండా పోయింది. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే, మళ్లీ ఏ. ప్రదీప్ కుమార్, ఇందిరాదేవి, మారుతీ ప్రసాద్, ఎం. వెంకటరమణ అనే వ్యక్తుల పేర్లపై మరో 2.50 ఎకరాల భూమిని ఆన్‌లైన్ నమోదు చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం మజరా దూలంవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తండ్రి (లేట్) సి. వెంకట్రాయప్ప పేరుతో 1989లో ప్రభుత్వం సర్వే నంబరు 41-4 నందు 1.58 ఎకరాల వ్యవసాయ భూమిని (పట్టా నంబరు: ఇూ.వీ.చీశీ. 923/4/1989) మంజూరు చేసింది. గత 30 ఏళ్లుగా ఈ భూమిపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారుల సహకారంతో రికార్డులను తారుమారు చేసి, తమ భూమిని దూళంవారిపల్లికి చెందిన కడపల ఆనంద రెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. ఆనంద రెడ్డి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలవంతుడు కావడంతో, తమ భూమిని తాము కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ప్రకాశం జిల్లా దొనకొండ మండలం గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన మయబ్రహ్మాచారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 601.3 నందు 1.80 ఎకరాలు, సర్వేనెం. 601.4 నందు 1.90 ఎకరాల మెట్ట భూమి తమ తల్లిదండ్రులైన లేటు క్రిష్టపాటి అన్నపూర్ణమ్మ, చంద్రశేఖరాచారి గారి పేరు మీద ఉంది. ఈ భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లోనూ, 'మీ భూమి' ఆన్‌లైన్ పోర్టల్‌లోనూ డిజిటల్ పట్టా పాసుబుక్కుల్లోనూ స్పష్టంగా తమ తల్లి అన్నపూర్ణమ్మ గారి పేరు (ఖాతా నెం. 1799) మీద నమోదు చేయబడి ఉంది. జీవనోపాధి నిమిత్తం గుంటూరులో నివసిస్తుండటాన్ని అదునుగా తీసుకున్న బొరిగొర్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈ భూమిని ఆక్రమించుకున్నాడు. అంతేకాకుండా స్థానిక రెవెన్యూ అధికారులను, రాజకీయ నాయకులను లోబరుచుకుని తన పేరు మీద అక్రమంగా నమోదు చేయించుకున్నాడు. అన్యాయంగా భూమిని ఎందుకు ఆక్రమించావని ప్రశ్నించినందుకు, "నీకు దిక్కున్న చోట చెప్పుకో, చేనులోకి అడుగుపెడితే నీ అంతు చూస్తా" అని సదరు వ్యక్తి ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపులకు పాల్పడుతున్నాడు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం మజరా దూలంవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తండ్రి (లేట్) సి. వెంకట్రాయప్ప పేరుతో 1989లో ప్రభుత్వం సర్వే నంబరు 41-4 నందు 1.58 ఎకరాల వ్యవసాయ భూమిని (పట్టా నంబరు: ఇూ.వీ.చీశీ. 923/4/1989) మంజూరు చేసింది. గత 30 ఏళ్లుగా ఈ భూమిపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారుల సహకారంతో రికార్డులను తారుమారు చేసి, తమ భూమిని దూళంవారిపల్లికి చెందిన కడపల ఆనంద రెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. ఆనంద రెడ్డి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలవంతుడు కావడంతో, తమ భూమిని తాము కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామానికి చెందిన పెద్దన్న గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 1997 నుంచి సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది స్థానిక బలవంతులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. తన అనుమతి లేకుండానే ఆ భూమిని ఇతరులకు కౌలుకు ఇస్తూ తమకు అన్యాయం చేస్తున్నారు. తమ భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ గతంలో పలుమార్లు తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించాం. అయితే క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పటికీ ఆ భూమి ఆక్రమణదారుల గుప్పిట్లోనే ఉంది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అనంతపురం జిల్లా గుమ్మగట్ట గ్రామానికి చెందిన భైరవానితిప్పకు చెందిన హనుమక్క గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 392లో 0.02 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించి, 28/12/2022న తన పేరు మీద పట్టా ఇచ్చారు. ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవాలని లక్ష రూపాయలు అప్పు చేసి మరీ బేస్మెంట్ (పునాది) కట్టుకున్నాను. కానీ తాము గ్రామంలో లేని సమయం చూసి కొందరు దుండగులు అన్యాయంగా తన ఇంటి పునాదులను పికివేశారు. దీనిపై స్థానిక తహశీల్దార్ గారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దాంతో న్యాయం కోసం రాయదుర్గం సివిల్ కోర్టును ఆశ్రయించాను. కోర్టు వారు తన వైపు న్యాయం ఉందని గుర్తించి, తనకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చారు. కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ, స్థానిక వీఆర్వో రమేష్, ఆర్ఐ రామాంజనేయులు, సర్వేయర్ గారు కలిసి తనను తీవ్రంగా వేధిస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారికి నేను ఫిర్యాదు చేసినా, "మీరు కలెక్టర్ దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేస్తారా?" అంటూ ఈ ముగ్గురు అధికారులు నన్ను ఇష్టమొచ్చినట్లు తిడుతూ, మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. కోర్టు ఉత్తర్వులను సైతం గౌరవించకుండా, పేద మహిళనైన తనకు ఇల్లు కట్టుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం బంగారుచెన్నేపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. అనంతపురం టౌన్ రామ్ నగర్ నివాసి అయిన మాధవరెడ్డి, అతని కుమారుడు విజయ్ మోహన్ రెడ్డిలు, తన నుండి భూమి కొనుగోలు నిమిత్తం ఒప్పందం చేసుకున్నారు. ఇందుకు ప్రతిఫలంగా రూ. 10,00,000/- విలువైన చెక్కులను అందజేశారు. అయితే ఆ చెక్కులను బ్యాంకులో జమ చేయగా అవి చెల్లలేదు. తన డబ్బు గురించి సదరు వ్యక్తులను నిలదీయగా, వారు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అటాక్ చేయడానికి ప్రయత్నించారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో కొత్త వ్యక్తులతో కలిసి తనను చంపే ఉద్దేశంతో దాడికి పాల్పడ్డారు. అక్కడ ప్రజలు గుమిగూడటంతో ప్రాణాలతో బయటపడ్డాను. ముఖ్య నిందితుడు మాధవరెడ్డిపై ఇప్పటికే అనంతపురం 2-టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు క్రిమినల్ కేసులు, ఇతర అక్రమ కేసులు నమోదై ఉన్నాయి. గతంలో రెడ్డిపల్లి సబ్ జైలుకు కూడా వెళ్ళి వచ్చిన ఈ వ్యక్తి, రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తనపై నమోదైన పాత కేసులను రద్దు చేసుకున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అన్నమయ్య జిల్లా నందలూరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన శ్యామలమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ మామగారైన అవసాని యద్దయ్య గారికి ముగ్గురు కుమారులు (నారాయణ, రామచంద్రయ్య, నరసింహులు). పెద్ద కుమారుడైన తమ బావగారు అవసాని నారాయణ గారు 05.12.2009న మరణించారు. ఆయన భార్య కూడా ముందే మరణించారు. వారికి సంతానం లేదు. వారసత్వంగా ఆ భూమి తమకు చెందాలి. తమ బావగారికి టంగుటూరు రెవెన్యూ గ్రామ సర్వే నెం: 1112/3 లో 2 ఎకరాల పట్టా భూమి ఉంది. ఈ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పుల్లంపేటకు చెందిన వైసీపీ నాయకులు బండి మారుబాబు, రెవూరు రామచంద్ర కలిసి దొంగతనంగా తీసుకువెళ్లారు. రాజకీయ పలుకుబడి, డబ్బు బలంతో నందలూరు మండల తహశీల్దారు, గ్రామ కార్యదర్శిని లోబరుచుకుని, తమకు ఎలాంటి సంబంధం లేని బండి హరిబాబు పేరు మీద ఆ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారు. తమ బావగారి మరణ సర్టిఫికేట్ కోసం తాము ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా జిల్లా అధికారుల ఆదేశాలు ఉన్నా కూడా మండల అధికారులు మంజూరు చేయడం లేదు. భూమి రికార్డులు మార్చవద్దని కోరినా రాజకీయ నాయకుల ఒత్తిడితో అధికారులు తమ మాట వినడం లేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిన్నెగుడి గ్రామానికి చెందిన రామాంజనేయులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..బోడగాని దాకి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 44/2లో సుమారు 3 ఎకరాల 83 సెంట్ల భూమిని ప్రభుత్వం 1950వ సంవత్సరంలోనే తమ బంధువు అయిన ఆసాది ఓబులేసు అనే వ్యక్తికి 'డి-పట్టా' కింద మంజూరు చేసింది. గత 76 ఏళ్లుగా ఆ కుటుంబం ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. అయితే ఓబులేసు మరణించాక, ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ కుటుంబ సభ్యులు పనుల కోసం అనంతపురం పట్టణానికి వలస వెళ్లాం. తాము గ్రామంలో లేని సమయాన్ని అదునుగా తీసుకున్న చిన్న సుబ్బరాయుడు, వి. వెంకటేషులు, టి. బీజన్యం రసూల్ సాబ్, అల్లీ పీరా అనే నలుగురు వ్యక్తులు.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆ 'డి-పట్టా' భూమిని చెరో 96 సెంట్ల చొప్పున అక్రమంగా రికార్డుల్లోకి ఎక్కించుకుని, రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయం కీలకం

**ప్రజావాణిలో వినతులు స్వీకరించిన కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం, మే 11 పల్లె వెలుగు :**



ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి వినతిపత్రాన్ని కలెక్టర్ శ్రద్ధగా పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తక్షణంగా పరిష్కరించగల అంశాలను వెంటనే పూర్తి చేయాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు మరోసారి ఆదేశించారు.

# వారం రోజుల్లో ఎపి లో వానలు

**అమరావతి : మే 11. పల్లె వెలుగు:**



వారం రోజుల్లో ఎపిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ మాట్లాడుతూ ఁ. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని శ్రీలంక పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందన్నారు. రాగల 48 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపారు. అల్పపీడనానికి అనుబంధంగా 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని చెప్పారు. ఫలితంగా వారం రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. సోమవారం కోస్తా జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయని తెలిపారు. గడిచిన 24 గంటల్లో అల్లూరి జిల్లా పాడేరులో అత్యధికంగా 3.24 సెం.మీ వర్షపాతం నమోదైందని వివరించారు.

# ఎంఎస్ జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 11**

ఎమ్మిగనూరు పట్టణంలోని మచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినుల సన్మాన కార్యక్రమం మరియు పతకాలు, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 550కు పైగా మరియు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను పతకాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేసిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక తమకు ఎంతో ఉపయోగపడిందని, ఉన్నత మార్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. విద్యార్థులను పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి చేరుకోవడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, మార్కెట్ యార్డు చైర్మన్, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో మారుమోగిన హాలహర్వి





**భారీ జనసంద్రంతో శ్రీ శ్రీ శ్రీ శివాలయ ఆంజనేయస్వామి**
**శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంలో**
**మాజీ ఎంపీ బుట్టా రేణుక**
**రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్**

**నందవరం పల్లె వెలుగు మే 11**

నందవరం మండలంలో హాలహర్వి గ్రామ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయేలా ఆధ్యాత్మిక వైభవం, భక్తి పారవశ్యం, ప్రజాభిమానంతో అత్యంత ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శివాలయ ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవం ఆద్యంతం కనులపండువగా సాగింది. గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుని భక్తజనాల రాకపోకలతో కళకళలాడింది. ఆలయ పరిసరాలు రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, ప్రతి వీధి భక్తి నినాదాలతో మారుమోగింది.బి ఈ మహోత్సవానికి మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా సమన్వయకర్త బుట్టా రేణుక , రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ ముఖ్య అతిథులుగా హాజరుకావడంతో గ్రామ ప్రజల్లో అపార ఉత్సాహం నెలకొంది. వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బుట్టా రేణుక కి, బుట్టా ప్రతుల్ కి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. డప్పులు, డ్రమ్స్, మేళతాళాలు, బాణాసంచా వెలుగులు, భక్తి గీతాల నడుమ భారీ ఊరేగింపుగా నాయకులను ఆలయానికి తీసుకెళ్లడం కార్యక్రమానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత భారీ నినాదాలతో ర్యాలీని ఉత్సాహభరితంగా మార్చగా, మహిళలు హారతులతో ఆహ్వానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధి జనసంద్రంగా మారిపోయింది. ఇంటింటి వద్ద ప్రజలు శాలువాలు, పూలమాలలు, భారీ గజమాలలతో నాయకులను ఘనంగా సత్కరించారు. అడుగడుగునా అభిమానులు పూల వర్షం కురిపిస్తూ "జై ఆంజనేయ స్వామి", "జై బుట్టా రేణుక", "జై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" నినాదాలతో హాలహర్వి గ్రామాన్ని మారుమోగించారు. నాయకులను ఒక్కసారి దగ్గరగా చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఆలయానికి చేరుకున్న బుట్టా రేణుక బుట్టా ప్రతుల్ గారు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన శిఖర కలశ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోగా, భక్తులు స్వామివారి దర్శనం కోసం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యత, భక్తి, ఆలయ అభివృద్ధిపై చూపిస్తున్న చిత్తశుద్ధి ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. హాలహర్వి గ్రామ ప్రజల ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని తెలిపారు. అలాగే బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ యువత భక్తి, సేవా కార్యక్రమాల్లో ముందుండడం ఆనందంగా ఉందని, గ్రామ దేవాలయాలు సమాజ ఐక్యతకు ప్రతీకలని అన్నారు. కార్యక్రమం మొత్తం




ఒక మహోత్సవ వాతావరణాన్ని తలపించింది. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఆలయ ప్రాంగణం నుండి గ్రామ వీధుల వరకూ కనిపించిన జన సందోహం ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పింది. భక్తి, సంప్రదాయం, ప్రజాభిమానాలు, రాజకీయ నాయకత్వం అన్నీ కలిసిన ఈ మహోత్సవం హాలహర్వి గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు సామాజిక ఐక్యత కూడా మరింత బలపడిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి: పెరుమళ్ల అన్నపూర్ణ

**బాధిత కుటుంబం పై దౌర్జన్యం చేస్తే సహించేది లేదు..**

**ఫోక్సో కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులను సస్పెండ్ చేయాలి.**



**సూర్యాపేట మే 11 పల్లె వెలుగు:**

మైనర్ బాలికను బెదిరించడంతో పాటు పాటు లైంగిక వేధింపులకు పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ అరెస్టు చేయకపోవడం ఏమిటని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ ప్రశ్నించారు.సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మైనర్ బాలిక తల్లిదండ్రులు మూడు నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పు పట్టారు.మైనర్ బాలికను తీవ్రంగా వేధించడంతో పాటు బాలిక విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్న భగీరథను నేటికీ అరెస్టు చేయకపోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకరికొకరు కుమ్మక్కై కేసుల నుంచి తప్పించుకునేందుకు స్పెషల్ బెయిల్ వచ్చేలా ఫోక్సో కేసులో సెక్షన్లు పెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు. మైనర్ బాలిక కుటుంబంపై దౌర్జన్యం చేస్తున్న పట్టించుకోకుండా భగీరథకు అనుకూలంగా చట్టం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నువ్వు తప్పు చేస్తే నేను కాపాడుతా నేను తప్పు చేస్తే నువ్వు కాపాడు అన్న రీతిలో పాలన సాగిస్తున్నాడన్నారు. బేటి పడావో బేటి బచావో అంటున్న ప్రధాని నరేంద్ర మోడీ భేటీ ఎక్కడ కాపాడబడుతుందో చెప్పాలన్నారు. బండి సంజయ్ కుమారుడి పై గతంలో చాలా కేసులు ఉన్నాయని వెంటనే బండి భగీరథను అరెస్టు చేసి కఠిన చర్యలు చేపట్టాలని బాధిత మైనర్ బాలిక కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళ లోకం ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బాలిక కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేస్తున్న బండి సంజయ్ పై కేసు నమోదు చేయడంతో పాటు ఫోక్సో కేసు నమోదైన బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝూన్సీ రమేష్,దంతాల సాయి ప్రియ,పోతురాజు ఇందుశ్రీ, భూక్యా జ్యోతి లింగా నాయక్, ధరావత్ విజయచంద్రు నాయక్, మహిళా నాయకురాలు పానుగంటి భవాని,పగిళ్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి -రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట మే 11**



యువత స్వయంకృషితో ఎదగాలని వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, , జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేని శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్,, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్ ,నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైజులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఇజ్రార్ అహ్మద్, మన్సూర్ (ఆర్ట్స్), దామోదర్ రెడ్డి,నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగు నాయక్, బొల్లెద్దు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com